ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 20 జూలై , 2026 | పేజీలు : 3




వివరాలు మెయిన్‌లో

**మహిళలకు ఇందిరా శక్తి చీరలు : ప్రభుత్వ విప్**

# హైటెక్ బస్టాండ్‌లో కాలుష్య పొగలు!

**వ్యర్థాలను అక్కడే కాలుస్తున్న సిబ్బంది : రసాయనిక పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రయాణికులు**





**ప్రజాపక్షం/సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి మధ్యలో 65వ జాతీయ రహదారిపై ఉన్న సూర్యాపేట హైటెక్ బస్టాండ్‌ను నిత్యం కాలుష్య పొగలు కమ్ముకుంటున్నాయి. ఈ బస్టాండ్ నుండి వివిధ ప్రాంతాలకు వేలాది మంది ప్రయాణికులు ప్రయాణించడం జరుగుతుంది. బస్టాండ్‌లోకి వచ్చిన ప్రయాణికులను కాలుష్య పొగ కమ్ముకుంటుంది. బస్టాండ్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది అక్కడ పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు ఇతర చెత్త, చెదారాన్ని తొలగించి ఇతర ప్రాంతాలకు తరలించకుండా బస్టాండ్ ఆవరణలోనే సిమెంట్ కుండీలలో పోసి తగలబెడుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది తోపాటు బస్టాండ్ ఆవరణలో వివిధ స్టాల్స్ నిర్వాహకులు కూడా తమ చెత్తాచెదారాన్ని ఆ కుండీలోనే పోస్తూ వారు చేసిన పనే వీరు చేస్తున్నారు. అందులో నుండి వెలువడే రసాయనిక వ్యర్థాల పొగతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కండ్ల మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతూ ముక్కు మూసుకొని గడుపుతున్నారు.

**ప్రయాణికులే కాదు... పరిసర ప్రాంత వాసులు సైతం...**

రసాయనిక పొగతో ప్రయాణికులే కాదు బస్టాండుకు సమీపంలో నివాసం ఉంటున్న వారు సైతం నిత్యం ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి. ఈ పొగతో అనారోగ్యానికి గురైన వారు ఇదే విషయం అనేక మంది ఉన్నారు. ప్రధానంగా కండ్లు, శ్వాసకోశ వ్యాధితో చిన్నారులు, వృద్ధులు అవస్థలు పడుతూ ఆసుపత్రుల పాలయ్యారు. ఈ విషయమై స్థానిక ఆర్‌టిసి అధికారులకు చెప్పిన ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రసాయనిక పొగను నివారించాలని ప్రయాణికులు, పరిసర ప్రాంత వాసులు వేడుకుంటున్నారు.

**వ్యర్థాలను తగులబెట్టకుండా చర్యలు తీసుకుంటాం : డిఎం సునిత**

హైటెక్ బస్టాండ్‌లో రసాయనిక వ్యర్థాలను తగులబెట్టకుండా చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ఆర్‌టిసి డిపో మేనేజర్ సునిత అన్నారు. ఈ విషయమై ఆమెను ప్రజాపక్షం వివరణ కోరగా పారిశుద్ధ్య సిబ్బంది, స్టాల్స్ యజమానులు వ్యర్థాలను ఆవరణలో తగులబెడుతున్న విషయం తమ దృష్టికి ఇప్పటికే వచ్చిందని చెప్పారు. దీంతో తాము స్టేషన్ సిబ్బందికి అలా చేయవద్దంటూ చెప్పడం జరిగిందన్నారు. సేకరించిన చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్‌తో వచ్చే మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

**వేలాది మంది ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే సూర్యాపేట హైటెక్ బస్టాండ్‌ను నిత్యం కాలుష్య పొగలు కమ్ముకుంటున్నాయి. బస్టాండ్ ఆవరణలో పేరుకుపోయిన చెత్త, చెదారం, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది, స్టాల్స్ నిర్వాహకులు దానిని ఇతర ప్రాంతాలకు తరలించకుండా అక్కడే కాలుస్తున్నారు. అందులో నుండి వెలువడే రసాయనిక పొగతో ప్రయాణికులతోపాటు పరిసర ప్రాంత వాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.**



## రూ.25లక్షల సహాయం

**2014 బ్యాచ్ ఎస్ఐల ఉదారత**

**ఎస్ఐ వెంకటనారాయణ కుటుంబానికి స్నేహితుల చేయూత**

**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** 2014 బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్స్‌పెక్టర్లు (ఎస్ఐ) ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 746 మంది ఎస్ఐ లు తమ ఉదారతను చాటుకున్నారు. తమతో పాటు ఎస్ఐగా సెలక్ట్ అయిన మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో అనతి కుటుంబాన్ని ఆదుకునేందుకు నడుం బిగించారు. అతని కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఆ మొత్తాన్ని ఆదివారం చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో మిత్రుని కుటుంబ సభ్యులకు అందజేశారు. చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన వెంకటనారాయణ 2014లో ఎస్ఐగా సెలక్ట్ అయిన కీసర పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ మే 19న మృతి చెందారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో అతని భార్య, ఇద్దరు కుమారులు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు తమవంతుగా ఆర్థికసాయం చేసి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో 2014 బ్యాచ్‌లో ఎంపికైన 746 మంది ఎస్ఐలు 25 లక్షల రూపాయలు సమకూర్చి ఆదివారం మృతుని కుమారులకు చెరో పది లక్షలు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు ఐదు లక్షల రూపాయల చెక్కులను అందజేసి మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు టి.శ్రీధర్ అధ్యక్షతన రెండు రాష్ట్రాల నుంచి సుమారు 50 మంది పాల్గొని సత్యనారాయణ కటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ తిరుపతి, ఎస్ఐలు శ్రీకాంత్‌గౌడ్, కోటేష్, నరేష్, ప్రవీణ్‌కుమార్, నవీన్, ఇరుగు రవి, మహేందర్‌లాల్, దేవేందర్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల కోసం ఎఐటియుసి సమరశీల పోరాటాలు

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్‌లపై తీవ్ర ఆగ్రహం - ధరల పెంపును ఖండించిన నాయకులు




వివరాలు మెయిన్‌లో

## కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వైఫల్యాలపై యువత తిరుగుబాటు

యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం

చిలుకూరులో ఘనంగా ఎఐవైఎఫ్ జిల్లా 3వ మహాసభలు

ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర




వివరాలు మెయిన్‌లో



## క్రీడలు విద్యలో భాగమే

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** క్రీడలు విద్యలో ఒక భాగమని మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం కోదాడ బాలల ఉన్నత పాఠశాలలో వాలీబాల్ క్రీడాకారులకు కోదాడ వాలీబాల్ అసోసియేషన్ వారు అందించిన క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం ఇటీవల పంజాబ్ నగరంలో నిర్వహించిన జాతీయ షూటింగ్ బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరుపున పాల్గొన్న కోదాడ పట్టణానికి చెందిన చరణ్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకులు బికె ఆర్ ట్రస్ట్ చైర్మన్ బద్దం భద్రారెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, టిఆర్ఎస్ పట్నం ఉపాధ్యక్షులు ఎస్‌కె నయిమ్, చెరుకు అశోక్, విష్ణువర్థన్ రావు, భద్రి గౌడ్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలో ప్రజలకు శాంతి భద్రతలకు ఎవరూ విఘాతం కలిగించవద్దని ఎస్ఐ పి. మధు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులను, అసభ్యకరమైన వ్యాఖ్యలను, తప్పుడు ప్రచారాలను రాజకీయపరంగా, రెచ్చగొట్టే విధంగా ఏ ఒక్కరు చేయవద్దని సూచించారు. ఇలాంటి పోస్టులు పెట్టినా, పోస్టులను ఫార్వర్డ్ (షేర్) చేసినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలుంటాయన్నారు. ప్రజలందరూ సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లికి జలాభిషేకం

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మండల కేంద్రంలో వేంచేసి ఉన్న ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభు శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణము నందుగల గంగమ్మ తల్లి దేవాలయంలో ని అమ్మవారికి యాదవులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అశించిన స్థాయిలో వర్షాలు పడక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా పడాలని గ్రామం దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ మేళ్లచెరువులోని యాదవులు, భక్తులు గంగమ్మ తల్లికి ఘనంగా జలాభిషేకం నిర్వహించార. ఈ సందర్భంగా దేవాలయం ముందున్న బండలపై జోరుపాశం పోసి కార్యక్రమానిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కార్యనిర్వహణాధికారి నాగేళ్ల శంభిరెడ్డి, ఆలయ ప్రధాన పూజారులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మలతో పాటు యాదవులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉన్నత లక్ష్యాలతో కృషి చేయాలి





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలతో కృషి చేస్తే విజయాలు తప్పకుండా సాధించవచ్చని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఐఐటి కాన్పూర్‌లో సీటు సాధించిన విద్యార్థి రంగ సుజిత్ అభినందన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, పిఆర్‌టియు యూనియన్ నాయకులు రంగా జగన్ సరస్వతి దంపతుల కుమారుడు సుజిత్ ఐఐటి కాన్పూర్‌లో సీటు సాధించడం కుటుంబానికి, ప్రాంతానికే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**విద్యార్థులను పరామర్శించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నర్సింగ్ కళాశాల హాస్టల్‌లో ఫుడ్‌పాయిజనింగ్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థినీలను ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. విద్యార్థినులకు అవసరమైన అన్ని చికిత్సలు అందించి వారి ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు, వైద్యులకు సూచించారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## విద్యాసంస్థలపై నిరాధార ప్రచారాలు, బెదిరింపులు ఆపాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధ ఆరోరా లా కాలేజ్ పై కొన్ని మీడియా వేదికల ద్వారా జరుగుతున్న నిరాధార ఆరోపణలు, ఏకపక్ష కథనాలు,బెదిరింపు ధోరణితో కూడిన ప్రసారాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని లా స్టూడెంట్ కత్తుల కాన్షీరామ్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణ పరిధిలోని ఆరోరా లా కళాశాల వద్ద ఆయన మాట్లాడుతూ వాస్తవాలను నిర్ధారించకుండా ఒక విద్యాసంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా హెచ్‌ఎంటీవీ, ఐ న్యూస్ ఛానళ్లలో కథనాలను ప్రసారం చేస్తున్నారని ఆరోపించారు. కాలేజీ యాజమాన్యాన్ని మానసికంగా వేధించేలా, భయ భ్రాంతులకు గురిచేసేలా కొంతమంది దళారులు, స్వప్రయోజనాల కోసం విద్యాసంస్థలపై ఒత్తిడి తీసుకురావడానికి మీడియాను ఆయుధంగా ఉపయోగిస్తూ, కాలేజీ యాజమాన్యంపై దూకుడుగా వ్యవహరించడం కాలేజీ ప్రాంగణంలోకి వెళ్లి బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి, విద్యా వ్యవస్థకు, మీడియా నైతిక విలువలకు విరుద్ధమైనవని ఏవైనా అక్రమాలు లేదా లోపాలు ఉన్నాయనే అనుమానాలు ఉంటే వాటిని చట్టబద్ధమైన అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విచారణ పూర్తికాకముందే మీడియా విచారణ పేరుతో తీర్పులు ఇవ్వడం, నిరాధార ఆరోపణలతో ఒక విద్యాసంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు.విద్యాసంస్థల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని మీడియా కూడా తన సామాజిక బాధ్యతను గుర్తించి, వాస్తవ నిర్ధారణతో, నిష్పాక్షికంగా వ్యవహరించాలని కోరారు.

## తిప్పర్తి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గురువయ్య



**ప్రజాపక్షం/తిప్పర్తి:** మండల ఉప సర్పంచుల ఫోరం సమావేశం ఆదివారం మండల కేంద్రంలో జరిగింది.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఫోరం రాష్ట్ర కార్యదర్శి చిన్నం బాలరాజు సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ క్రమంలో తిప్పర్తి మండల అధ్యక్షుడిగా గడ్డమీది గురువయ్య,ఉపాధ్యక్షుడిగా పరమేశ్, ప్రధాన కార్యదర్శిగా సౌజన్య, సహాయ కార్యదర్శిగా శరత్ బాబు, కోశాధికారిగా దేవకమ్మ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గురువయ్య మాట్లాడుతూ ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం ఫోరం ద్వారా ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచుల పాత్ర కీలకమని, వారికి తగిన గుర్తింపు, గౌరవ వేతనం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉప సర్పంచులకు ఇవ్వాల్సిన హక్కులు,నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచులు, ఫోరం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం వీరబోయిన పల్లి, శకృతండా గ్రామాలకు చెందిన నాయకులు దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా నాయకులు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, గ్రామాల సమస్యలు మరియు ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ తో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబోయినపల్లి, శకృతండా గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల ఖాళీలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు ఎం.భీమార్జునరెడ్డి ఆదివారం తెలిపారు.కళాశాలలో ఫిజిక్స్ విభాగంలో ఒక పోస్టు, కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్ విభాగంలో ఒక పోస్టు, ఇంగ్లిష్ విభాగంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ చదివి కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలతో పాటు బోధనా అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ లోపు తమ దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో నేరుగా సమర్పించాలని సూచించారు.అతిథి అధ్యాపకుల నియామక ప్రక్రియ కళాశాల విద్య కమిషనర్ కార్యాలయం జారీ చేసిన మార్గదర్శకాలు, ఉత్తర్వులకు అనుగుణంగా నిర్వహించబడుతుందని అన్నారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సాధారణ ప్రసవం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్రీవల్లికి వైద్యాధికారిణి నాగిని నేతృత్వంలో సాధరణ ప్రసవం ద్వారా రెండున్నర కిలోల బరువున్న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ నాగిని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు సేవలు అందిస్తున్నామన్నారు. ఆధునిక పరికరాలతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన సేవలు అందిస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు విశ్వాసం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. శ్రీవల్లి నిడమనూరు ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తుండగా, ఆమె భర్త వినోద్ పాలకవీడు కల్మెట్ తండా ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు.

## పౌష్టికాహార పంపిణీ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న కరాటే విద్యార్థులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి వారం ప్రాక్టీస్ చేస్తున్న కరాటే విద్యార్థిని విద్యార్థులకు వారి వారి ప్రతిభను బట్టి ప్రోత్సాహకాలు ఇవ్వడంలో భాగంగా ఈ వారం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ శిక్షణా శిబిరంలో సుమారు 80 మంది కరాటే విద్యార్థులకు ఉచితంగా బత్తాయి పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ హాజరై చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. ప్రస్తుత కాలంలో క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అఈ కార్యక్రమంలో కరాటే అకాడమీ జాతీయ అధ్యక్షులు బూడిద సైదులు, బిఎస్ఎన్ఎల్ శీను పాల్గొన్నారు.





## సిఎం సహాయనిధి వరం

**ప్రజాపక్షం/హాలియా:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చే ఆర్థిక సాయం ఆపదలో ఉన్న బాధ్యత కుటుంబాలకు ఎంతో కొంత అండగా ఉంటుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని అనన్య వెంచర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం సహాయనిధి చెక్కులను వివిధ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, వద్దే సతీష్ రెడ్డి,ఆవుల పురుషోత్తం, చిట్టి పోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షులు సమావేశం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అంబాల గ్రామంలో ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు పింగళి విజయ్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో పార్టీ తదితర కార్యాచరణ, సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. రానున్న పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడం, ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి ప్రజల్లోకి తీసుకెళ్ళడంపై నాయ కులు దిశానిర్దేశం చేశారు. బూత్ అధ్యక్షులు తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి పార్టీ అభి వృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావే శంలో మండల ఉపాధ్యక్షులు సురేష్, సోషల్ మీడియా కన్వీనర్ సాయితేజ, కిషోర్‌గౌడ్, మల్లేష్, రామనర్సయ్య, కిష్టయ్య, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడిగా ఎస్ఎన్. మూర్తి



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలో కొల్లు కోటయ్య పంక్షన్‌హాల్‌లో జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన ప్రెస్ కమిటి ఏర్పాటు చేసి నూతన కమిటీ అధ్యక్షునిగా ఎస్ఎన్ మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కుంచం ఉపేందర్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలి పారు. కమిటీ ఉపాధ్యక్షులుగా బుచ్చయ్య లింగయ్య, సహాయ కార్యదర్శిగా ఏనుగుల వంశీచ రమేష్, కోశా ధికారిగా మహమ్మద్ రఫీ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహయ సహకా రాలు అందిస్తానని, అందరికి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారమే దిశగా పనిచేస్తానని అన్నారు. మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయ కులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో మాకు తోడ్పాటునందించాలన్నారు.

## ఉచిత కంటి శిబిరం

**ప్రజాపక్షం/నకిరేకల్** :శ్రీసత్య సాయి బాబా శతజ యంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 91 మందికి కంటి పరీక్షలు చేసి 43 మందిని శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ గర్రె శ్రీనివాసులు,జిల్లా అద్యక్షులు దేవరశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** యూత్ కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టపరిచి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపాలని మాజీ జెడ్పిటిసి,ఉమ్మడి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ యూత్ కాంగ్రెస్ అంటేనే కాంగ్రెస్ పార్టీకి వెన్నముఖ అని యూత్ కాంగ్రెస్‌లో కష్టపడి పనిచే సిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొ న్నారు. గతంలో యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారే ఇప్పుడు కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులుగా,ప్రజా ప్రతినిధులుగా, రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకు లుగా ఎదిగారని అన్నారు. జిల్లా ఇన్చార్జీలు చంద్రిక, పి.నాగార్జునలు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పటి ష్టత కోసం ప్రతి కార్యకర్త సైనికులు పనిచేయాలని దిశా,నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు,12వ డివిజన్ కార్పొరేటర్ మామిడి కార్తీక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, నవీన్,విజయ్,రంజిత్, ముజ్జు పాల్గొన్నారు.

## కంచర్లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** నల్లగొండ అభివృద్ధి ప్రదాత,మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పై నల్లగొండ మేయర్ బుర్రి చైత న్య చేసిన విమర్శ లను తీవ్రంగా ఖండిస్తున్నాననిమున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి తెలియజేశారు.తాము నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టిన ఫ్లైఓ వర్ పూర్తయి రెండు నెలలు అవుతు న్న ప్రారంభిం చక,ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు.డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.ఫ్లై ఓవర్ ప్రారంభంలో జాప్యం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు కోల్పోతుంటే స్థానిక ప్రజలు, మీడియా మిత్రులు కంచర్ల భూపాల్ రెడ్డి దృష్టికి తీసుకొని వస్తే ప్రజల కొరకు మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను పోలీసులతో దౌర్జ న్యంగా దాడి చేయించింది మీరు కాదా అని ప్రశ్నిం చారు.రెండు నెలలు ఓపిగ్గా ఎదురుచూసిన తర్వాత ప్రజల ప్రాణాలు పోతుంటే చూడలేక తప్పనిసరి పరి స్థితులలో ధర్నా చేయాల్సి వచ్చిందన్నారు.మీలాగా నాటి మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించవలసిన నల గొండ ఆర్డిఓ కార్యాలయాన్ని,తిప్పర్తి మోడల్ స్కూల్ ను తాళాలు పగుల కొట్టి, దౌర్జన్యంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినట్లు మేమేమి ఫ్లైఓవర్ ప్రారంభిం చలేదన్నా రు.ఇప్పటికైనాతప్పుడు విమర్శలు మాని నల్లగొండనగర అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

## ఆర్‌టిసి ఉద్యోగి కుమారుడికి ఎంబిబిఎస్ సీటు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కఠోర శ్రమ, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని మిర్యాలగూడ పట్టణానికి చెందిన విద్యార్థి మందుల దీపక్ నిరూపిం చాడు. జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి 489 మార్కులు సాధించడంతో పాటు ఎంబీబీఎస్ సీటును సొంతం చేసుకున్నాడు. పట్టణంలోని సీతారాంపురం ప్రాంతానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి మందుల గోవర్ధన్ సంపూర్ణల కుమా రుడైన దీపక్ చిన్నతనం నుంచే చదువులో రాణిస్తూ వస్తున్నాడు. దీపక్ తన పాఠశాల విద్యాభ్యా సాన్ని మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ టెక్నో ఉన్నత పాఠశాలలో పూర్తి చేసి పదో తరగతిలో 10 జీపీఏ సాధించి రికార్డు సృష్టించాడు. ఆ తర్వాత హై దరాబాద్ నగరంలోని నారాయణ జూనియర్ కళాశా లలో ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపులో చేరి 967 మా ర్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధిం చాడు. ప్రస్తుతం జాతీయ స్థాయి పోటీ పరీక్ష అయిన నీట్‌లో మంచి ప్రతిభ చూపి వైద్య సీటు సాధించడం పట్ల తల్లిదండ్రు లు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఆటోను ఢీకొట్టిన కారు : మహిళలకు గాయాలు

**ప్రజాపక్షం/చింతపల్లి :** అతివేగంగా వచ్చిన కారు నిలిచి ఉన్న ఆటోను ఢీ కొట్టడంతో పలువురి మహిళ లకు తీవ్రగాయాలయిన సంఘటన మండల పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కొలుకులపల్లి గ్రామానిక చెందిన జింకల లింగస్వామి తన ఆటోలో పలువురు మహిళలతో కలసి వావిల్‌కోల్‌కు బయలుదేరారు. చింతపల్లి ఎక్స్ రోడ్ సమీపానికి రాగానే మహిళలు త్రాగునీరుకోసం ఆటో ను రోడ్డు పక్కుకు నిలిపారు. హైదరాబాదు వైపు నుండి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన కారు ఆటోను ఢీకొట్ట డంతో ఆటోలో ఉన్న మహిళలతోపాటు ఆటో పక్కన ఉన్న మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదం లోఎనిమిది మందికి తీవ్రగాయాలు కాగా వారిని చికి త్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. ఆటో డ్రైవర్ లింగస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చిస దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



## శశికళ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** సీపీఎం సీనియర్ నాయ కురాలు,మహిళా,వ్యవసాయ కార్మిక సంఘాల పక్షాన అలుపెరగని పోరాటాలు చేసిన కామ్రేడ్ పన్నాల శశికళ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆపార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. ఆదివారం నకిరే కల్ పట్టణంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో చిత్రపటానికి పూలమాలు వేసిఘనంగానివాళుల ర్పించారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకె ళ్లడమే మనమిచ్చే నిజమైన నివాళి అని పిలుపుని చ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం,సిపిఎం పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు,నాయకులు లకపాక రాజు పాల్గొన్నారు.



## వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**ప్రజా పక్షం/నకిరేకల్ :** కట్టంగూర్ మండలం మల్లారం గ్రామ ఉప సర్పంచ్ దండెపల్లి జగదీష్ బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఆది వారం ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు.ఈదులూర్‌కు చెందిన చింత వెంకటనర్సయ్య నల్గొండ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో ఎమ్మెల్యే వీరేశం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కట్టం గూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి,పెద్ది సుక్కయ్య, పెద్దియాద గిరి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి నవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారా యణ స్వామి దేవస్థానం,దుర్గాదేవి ఆలయంలో వారాహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. జూలై 15న ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రామడుగు శ్రీని వాస శర్మ ఆధ్వర్యంలో శాస్త్రక్తంగా నిర్వహించారు.ఉదయం అమ్మ వారికి విశేష అభిషేకాలు నిర్వహించగా,సాయంత్రం శ్రీచక్ర సహిత వారాహి దేవి కుంకుమార్చన, వారాహి హోమం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామడుగు శ్రీనివాస శర్మ,అశ్విని శర్మ, గుడి చైర్మన్ ఓరుగంటి రమేష్,బాలగోని కుమా ర్ ఉమారాణి,కొల్లు వీరేశం రేణుక,రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, చోగోని లక్ష్మి,గంజి భాను రేఖ, పోగుల పూలమ్మ,గుండు రూప, ఇల్లెందుల మనమ్మ,ఎరుకల కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు హమాలీల సంక్షేమం కోసం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం నకిరేకల్‌లో హమాలీల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవ సాయ మార్కెట్లు, కూరగాయ లు, పండ్ల మార్కెట్లు, ఎఫ్‌సీఐ, సివిల్ సప్లై, సిమెంట్,తదితర రంగాల్లో పనిచేస్తున్న హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని కోరారు. ఈసమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి లకపాక రాజు, జిల్లా కమిటీ సభ్యుడు వంటేపాక వెంకటేశ్వర్లు, హమాలీ యూనియన్ నాయకులు తాడ్వాయి రాములు,ఎస్. వీరయ్య,కృష్ణయ్య,మల్సూర్,సైదులు పాల్గొన్నారు.

## జగదీశ్ రెడ్డిని కలిసిన ప్రసన్న రాజ్



**ప్రజాపక్షం/నకిరేకల్:** విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్న రాజ్ ఎయిర్‌పోర్టులో మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.